
MRR 69 TV
అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 2 | సంచిక : 234 | సోమవారం 31 మార్చి 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# వైజాగ్ స్టేడియంలో సందడి చేసిన
# నారా లోకేష్ జై షా





- వైజాగ్ స్టేడియం ఆధునీకరణ పనులకు శిలాఫలకం ఆవిష్కరించిన మంత్రి లోకేష్,ఐసీసీ ఛైర్మన్ జైషా, బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ కేశినేని శివనాద్ సానా సతీష్ బాబు
- వైజాగ్ లో మరిన్ని అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్ లు
- సుందరంగా స్టేడియం
- ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ను అభినందించిన బీసీసీఐ



**(అంకుశం, స్పోర్ట్స్ ప్రతినిధి విశాఖపట్నం, మార్చి 31) :**

విశాఖపట్నంలో క్రికెట్ సందడి గతంలో ఎన్నడూ లేని విధంగా కొనసాగుతోంది ఢిల్లీ జట్టు వరుసగా రెండు విజయాలు నమోదు చేయడంతో వైజాగ్ లో క్రికెట్ ఫీవర్ మరింత వేడెక్కిందివైజాగ్ నగరంలోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నందు మంత్రి నారా లోకేష్ ఐసీసీ చైర్మన్ జైశా సందడి చేశారు భారత క్రికెట్ కంట్రోల్ బోర్డ్ బీసీసీఐకు అనుబంధంగా ఆంధ్రాలో క్రికెట్ అభివృద్ధి కోసం ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ గత 70 సంవత్సరాలు పైగా పనిచేస్తున్న విషయం తెలిసిందే 18 సంవత్సరాల తర్వాత వైజాగ్ లోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియాన్ని నూతనంగా సుందరంగా తయారు చేశారు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు కేసినేని చిన్ని రాష్ట్ర కార్యదర్శి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ప్రత్యేక చొరవతోతో స్టేడియం కు నూతన హంగులు ఏర్పడ్డాయి విశాఖలోని ఏసీఏ-వీడీసీఏ క్రికెట్ స్టేడియం లో ఆదివారం స్టేడియం పునరుద్ధరణ, ఆధునీకరణను పురస్కరించుకుని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ శిలాఫలాకాన్ని ఐసీసీ ఛైర్మన్ జైషా, బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ, ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), కార్యదర్శి సానా సతీష్ బాబుతో కలిసి మంత్రి లోకేష్ శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు వైజాగ్ లోని విమానాశ్రయంలో మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు నారా లోకేష్ ని జైషాను కలిసి - మిగతా2లో









# చట్టబద్ధపాలన లేదు

- ఏపీలో కక్ష రాజకీయాలకు బలవుతున్న బడుగు, బలహీన వర్గాలు
- "రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి
- వైఎస్సార్‌సీపీ కార్యకర్తలమీద, నాయకులమీద దాడులు పరిపాటిగా మారాయి
- రక్షణ కల్పించాల్సిన పోలీసుల్లో కొందరు అధికారపార్టీ నాయకులతో కుమ్మక్కయ్యారు
- రాష్ట్రంలో వ్యక్తుల భద్రతకు భరోసా లేని పరిస్థితులు నెలకొన్నాయి



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి గుంటూరు**

కూటమి పాలనలో రాజకీయ ఆధిపత్యం కోసం టీడీపీ చేస్తున్న అరాచకాలను, అఘాయిత్యాలను వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. మళ్లీ పగడ విప్పిన ఫ్యాక్షన్ రాజకీయానికి.. తాజాగా రాప్తాడులో బలైన వైఎస్సార్సీపీ కార్యకర్త కురుబ లింగమయ్య ఉదంతంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయి. ఏపీలో చట్టబద్ధపాలన లేదు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలమీద, నాయకులమీద దాడులు పరిపాటిగా మారాయి. రక్షణ కల్పించాల్సిన పోలీసుల్లో కొందరు అధికారపార్టీ నాయకులతో కుమ్మక్కయ్యారు. రాష్ట్రంలో వ్యక్తుల భద్రతకు భరోసా లేని పరిస్థితులు నెలకొన్నాయి. బడుగు, బలహీన వర్గాల వారిని కక్ష రాజకీయాలకు బలిచేస్తున్నారు" అని ఆవేదన వ్యక్తం చేశారాయన. రామగిరి మండల ఉప ఎన్నికల్లో జరిగిన అరాచకాల వెనుక పోలీసుల వైఫల్యం తీవ్రంగా ఉంది. రామగిరిలో వైఎస్సార్‌సీపీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు టీడీపీ నేతల దౌర్జన్యాలతో భయభ్రాంతులకు గురై ఎన్నికలను బహిష్కరించారు. అయినా పోలీసులు అధికార పార్టీకి వంతపాడుతూ పైగా వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు నమోదు చేయడం దుర్మార్గం. లింగమయ్య కుటుంబానికి అండగా.. .. కురబ లింగమయ్య హత్యను - మిగతా3లో



## ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్

- వరంగల్ అగ్ర నేత రేణుక మృతి
- వారం రోజుల వ్యవధిలో ఇద్దరు అగ్రనేతల్ని కోల్పోయింది.
- దంతెవాడ జిల్లాలో మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య భీకర ఎదురుకాల్పులు
- ఆపరేషన్ కగార్ పేరిట హెూం మంత్రి అమిత్ షా పర్యవేక్షణలో ఆపరేషన్

# సీఎం చంద్రబాబు మరో కీలక నిర్ణయం..

- కుప్పం గంగమ్మ టెంపుల్ పాలకమండలి ఆలయ కమిటీ నియామకం
- చైర్మన్‌తో కలిపి 11 మందితో కమిటీని ఏర్పాటు
- బీఎంకే రవిచంద్ర బాబు చైర్మన్‌గా, మరో 10 మందిని సభ్యులు
- చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమైన టెంపుల్ కావడంతో స్వయంగా కమిటీని ఎంపిక చేశారు.

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి చిత్తూరు**

కుప్పం గంగమ్మ టెంపుల్ పాలకమండలి కమిటీని సీఎం చంద్రబాబు నియమించారు. చైర్మన్‌తో కలిపి 11 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. బీఎంకే రవిచంద్ర బాబు చైర్మన్‌గా, మరో 10 మందిని సభ్యులుగా నియమించారు. టీడీపీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో రెండేళ్ల పాటు కుప్పంలో రవిచంద్ర అన్నా క్యాంటీన్‌ను నిర్వహించారు. గత జగన్ ప్రభుత్వ దాష్టీకాలను ఎదిరించి అన్నా క్యాంటీన్‌ను రవిచంద్ర నిర్వహించారు. చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో ముఖ్యమైన టెంపుల్ కావడంతో - మిగతా3లో



# వైజాగ్ స్టేడియంలో సందడి చేసిన నారా లోకేష్ జై షా





-మొదటిపేజీ తరువాయి

ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు వైజాగ్ లో అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్లు మరిన్ని నిర్వహించేందుకు కృషి చేయాలని కోరారు స్టేడియం కు వచ్చిన నారా లోకేష్ కు ఏసీఏ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు ఎటువంటి లోపాలు జరగకుండా దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించారు నారా లోకేష్ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యాలయాన్ని సందర్శించారు అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి కేసినేని చిన్ని సానా సతీష్ బాబు నారా లోకేష్ వివరించారు గతంలో స్టేడియం ఏ విధంగా ఉండేది ఇప్పుడు ఏ విధంగా తయారు చేసాం అన్నది ఒక ఫోటోల రూపంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఏర్పాటు చేసి మంత్రిలోకేష్ కి వివరించారు

స్టేడియం సుందరంగా తయారు చేయడం పట్ల అన్ని ఏర్పాట్లు చాలా బాగున్నాయని బీసీసీఐ అధ్యక్షులు రోజర్ బిన్నీ ఐసీసీ ఛైర్మన్ జైశా ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శి ఇతర సభ్యులను అభినందించారు స్టేడియంని సుందరంగా తయారు చేశారని భవిష్యత్తులో మరిన్ని మ్యాచులు నిర్వహించేందుకు అవకాశం కల్పిస్తామని బీసీసీఐ అధ్యక్షుడు ఇతర ప్రతినిధులు అన్నారుఈ సందర్భంగా ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), మంత్రి నారా లోకేష్ శాలువాతో సత్కరించి వెంకటేశ్వరస్వామి ప్రతిమను బహుకరించారు. అలాగే ఐసీసీ ఛైర్మన్ జైషా, బీసీసీఐ ప్రెసిడెంట్ రోజర్ బిన్నీ లను కూడా ఏసీఏ అధ్యక్షుడు ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని) రాష్ట్ర కార్యదర్శి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబుసత్కరించారు. అనంతరం వీరంతా స్టేడియంలో జరిగిన ఢిల్లీ క్యాపిటల్స్ వర్సెస్ సన్ రైజర్స్ ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ ను వీక్షించారు. ఈ కార్యక్రమంలో ఏసీ ఆ ఉపాధ్యక్షుడు ప్రశాంత్ మాజీ క్రికెటర్ చాముండేశ్వరినాథ్, బీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా, అపెక్స్ కౌన్సిల్ సభ్యులు గీతారెడ్డి భారత మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్, ట్రెజరర్ దండమూడి శ్రీనివాస్, ఇతర ఏసీఈ అపెక్స్ మెంబర్స్ పాల్గొన్నారు. వైజాగ్ స్టేడియంని అద్భుతంగా సుందరంగా తయారు చేయడంతో రాబోవు రోజుల్లో మరిన్ని అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్లు రాబోతున్నాయని రాష్ట్ర కార్యదర్శి సానా సతీష్ బాబు తెలిపారు సెప్టెంబర్ లో మహిళల ప్రపంచక పోటీలకు విశాఖపట్నం వేదిక కానున్నదని అదే విధంగా మరికొన్ని అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్లు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డ్ ఆంధ్ర క్రికెట్ సంఘం కు కేటాయించడం జరుగుతుందని సానా సతీష్ బాబు అన్నారు స్టేడియం సుందరంగా తయారు చేయడానికి ఆంధ్ర క్రికెట్ అపెక్స్ కౌన్సిల్ సభ్యులు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్కు అనుబంధంగా ఉన్న అన్ని జిల్లాల అధ్యక్షులు కార్యదర్శులు ఎంతగానో సహకారం అందించారని వారందరి సహకారంతో స్టేడియం ను సుందరంగా తయారు చేశామని భవిష్యత్తులో అన్ని జిల్లాలలో కూడా మంచి స్టేడియంలో నిర్మించి మౌలిక వసతులను పెంచేందుకు కృషి చేస్తామని రాష్ట్ర కార్యదర్శి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు తెలిపారు అందరి సహకారంతో ఆంధ్రాలో క్రికెట్ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామని ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తామని రాజ్యసభ రాష్ట్ర కార్యదర్శి సభ్యులు సానా సతీష్ బాబు అన్నారు

# ఈసారి కడపలో మహానాడు

-మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గంలో 41 వేల సభ్యత్వాలు నమోదు చేసినందుకు అభినందనలు. యువగళం పాదయాత్రలో కష్టపడిన కార్యకర్తలను గుర్తించాలని ఇక్కడ కార్యకర్తలు నాకు చెప్పారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ, సోషల్ మీడియా, సభ్యత్వ నమోదులో మెరుగైన పనితీరు కనబర్చిన వారి వివరాలను ఆన్ లైన్ లో పెట్టా. ఎవరు పనిచేస్తున్నారో తెలుసుకునేందుకు ఈ విధానం అమలుచేస్తున్నాం. టీడీపీలో కష్టపడిన కార్యకర్తలకే నామినేటెడ్ పదవులు ఇస్తాం. ఈ విషయంలో క్లారిటీతో ఉన్నాం. కష్టపడి పార్టీకోసం పనిచేయండి. ప్రస్తుత మన ప్రభుత్వం ఐదేళ్లు ఉంటుంది. తొలిసారి అవకాశం రాకపోయినా మూడు విడతల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తాం. అధైర్యపడవద్దు అని లోకేశ్ చెప్పారు.

**అలకలు మాని పార్టీ కోసం పనిచేయండి...**

మే తర్వాత కేడర్ అంతా ప్రజల్లోకి వెళ్లాలి. మే నెలలో కడపలో మహానాడు నిర్వహించబోతున్నాం. ఈలోగా కుటుంబ సాధికార సమితులు, బూత్, క్లస్టర్ కమిటీలు, అనుబంధ సంఘాలు, జిల్లా కమిటీల నియమకాన్ని పూర్తి చేస్తాం. మహానాడులో జాతీయ అధ్యక్షుడి ఎన్నిక తర్వాత రాష్ట్ర కమిటీ నియమాకం చేపడతాం. పార్టీ కేడర్ అంతా ప్రతి 3 నెలలకు ఒకసారి ప్రజల్లోకి వెళ్లాలి. జగన్ పై కంటే పార్టీ కార్యకర్తల కోసమే నేను ఎక్కువగా పోరాడుతుంటాను. సమస్యలపై నిర్ణయం తీసుకునే వరకు అందరం కూర్చుని చర్చిద్దాం. ఒకసారి నిర్ణయం తీసుకున్నాక అందరం కలిసి పనిచేయాల్సిందే. అలకలుమాని నమ్ముకున్న సిద్ధాంతం కోసం ప్రతి కార్యకర్త పనిచేయాలి.

**ఇకపై నిరంతరం యువరక్తం ఎక్కిస్తాం...**

ఇకపై పార్టీలో నిరంతరం యువరక్తం నింపాలని నిర్ణయించాం. యువత రాజకీయాల్లోకి రావాలి. ఏ నాయకుడు కూడా ఒకే పదవిలో మూడుసార్లకు మించి ఉండకూడదని ప్రతిపాదిస్తున్నాం. గ్రామస్థాయి అధ్యక్షుడికి కూడా పొలిట్ బ్యూరోలో స్థానం లభించే పరిస్థితి రావాలి. పార్టీలో కరడుగట్టిన కార్యకర్తలంతా అయిదేళ్లు నరకం అనుభవించారు. ఎన్నో కేసులుపెట్టి హింసించారు. హోంమంత్రి అనితపై కూడా 23 కేసులు ఉన్నాయి. పాదయాత్ర సమయంలో పోలీసులు నాకు సెక్యూరిటీ అడిగితే ఇవ్వలేదు. ఇప్పుడు వద్దంటే వస్తున్నారు. రామతీర్థం వెళ్లడానికి బాబు గారు విశాఖ ఎయిర్ పోర్టుకు వస్తే రోడ్డుకు అడ్డుగా పొక్లయినర్లు పెట్టారు. పాదయాత్ర సమయంలో నా స్టూల్, మైక్ లాక్కున్నారు. ఈరోజు టైం బాగుంది కదా అని గతాన్ని మర్చిపోవద్దు. కుటుంబంలో మాదిరి పార్టీలో కూడా భిన్నాభిప్రాయాలు ఉంటాయి. పరిష్కరించుకొని ముందుకు సాగాలి.

**ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లండి...**

తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే ఫస్ట్. కేడర్ కార్యాలయాలకు వెళ్లి చట్టపరంగా పరిష్కరించరించగలిగిన సమస్యలను స్థానికంగా పరిష్కరించేందుకు చొరవచూపాలి. మే నెల నుంచి ప్రతిరోజూ 300 మందికి చొప్పున పార్టీ కేడర్ కు శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తాం. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో సమస్యలను ఎక్కడికక్కడే పరిష్కరించుకోవాలి. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 10 నెలలు అయింది. మరో రెండు నెలల్లో మహానాడు నిర్వహించుకోబోతున్నాం. ఇతర పార్టీ ఎమ్మెల్యే ఉన్నచోట సమన్వయ లోపం కారణంగా సమస్యలు వస్తున్నాయి. ఎమ్మెల్యే లేనిచోట అక్కడ ఇన్ చార్జి ప్రతి వారం కూర్చుని మాట్లాడుకోవాలి. చట్టపరిధిలోని పనుల కోసం కార్యకర్తలు కార్యాలయాలకు వెళితే పనులు చేయాల్సిందే. ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లాలి అని మంత్రి లోకేశ్ కార్యకర్తలను కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ కార్యకర్తలను మంత్రి అభినందించారు. సభ్యత్వం, మన టీడీపీ, భవిష్యత్తుకు గ్యారంటీ వంటి అంశాల్లో అవార్డు అందుకున్న ధర్మాల ఆదిరెడ్డి అనే కార్యకర్తను ప్రత్యేకంగా అభినందించారు.

**తప్పుడు కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకుంటాం...**

ఈ సమావేశంలో పలు సమస్యలను కార్యకర్తలు మంత్రి లోకేశ్ దృష్టికి తెచ్చారు. వైసీపీ సర్పంచ్ లతో పాటు 10 శాతం వైసీపీ వారు కూడా టీడీపీ సభ్యత్వ కార్డులు తీసుకున్నారని తెలిపారు. అచ్యుతాపురం సెజ్ కు సంబంధించి ఆర్ అండ్ ఆర్ లో ఇంకా 200 మందికి స్థలాలు ఇవ్వలేదని, ఆ సమస్యను పరిష్కరించాలని కోరారు. పూడిమడకలో ఫిషింగ్ హార్బర్ నిర్మించాలని విన్నవించారు. ఉపాధి హామీ, నీరు-చెట్టు బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. కార్యకర్తలపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయాలని కోరారు. ఉపాధి హామీ, నీరు-చెట్టు బిల్లులు, తప్పుడు కేసులకు సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని సంప్రదించాలని మంత్రి లోకేశ్ కార్యకర్తలను సూచించారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రులు వంగలపూడి అనిత, కొల్లు రవీంద్ర, ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్ దామచర్ల సత్య, యలమంచిలి నియోజకవర్గ టీడీపీ ఇన్ చార్జి ప్రగడ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**అలకలు వద్దు.. కష్టపడి పనిచేయండి**

అందరం కలిసి పోరాడి ఆంధ్రప్రదేశ్‌లో చరిత్ర తిరిగి రాశామని..164 స్థానాలు కైవసం చేసుకున్నామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి , మంత్రి నారా లోకేష్ అన్నారు. సోమవారం యలమంచిలి నియోజకవర్గంలో కార్యకర్తలు, నేతలతో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. జూన్ నుంచి మనం సాధించిన విజయాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. భిన్నాభిప్రాయాలు ఉన్నా అందరూ కలసికట్టుగా ముందుకు సాగాలన్నారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తకే అగ్రతాంబూలమని, ఆ తర్వాతే ఎవరైనా అని స్పష్టం చేశారు. తొలిసారి అవకాశం రాకపోయినా మూడు విడతల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని, అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. అలకలుమాని పార్టీ కోసం పని చేయాలని కోరారు.

మే తర్వాత కేడర్ అంతా ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. మే నెలలో కడపలో మహానాడు నిర్వహించబోతున్నామని తెలిపారు. మహానాడులో జాతీయ అధ్యక్షుడి ఎన్నిక తర్వాత రాష్ట్ర కమిటీ నియమాకం చేపడతామన్నారు. పార్టీ కేడర్ అంతా ప్రతీ మూడు నెలలకు ఒకసారి ప్రజల్లోకి వెళ్లాలన్నారు. జగన్ పై కంటే పార్టీ కార్యకర్తల కోసమే తాను ఎక్కువగా పోరాడుతుంటానని వెల్లడించారు. ఇకపై నిరంతరం యువరక్తం ఎక్కిస్తామన్నారు. ఏ నాయకుడు కూడా ఒకే పదవిలో మూడుసార్లకు మించి ఉండకూడదని ప్రతిపాదిస్తున్నామన్నారు. గ్రామస్థాయి అధ్యక్షుడికి కూడా పొలిట్‌బ్యూరోలో స్థానం లభించే పరిస్థితి రావాలని తెలిపారు. పార్టీలో కరుడుగట్టిన కార్యకర్తలంతా అయిదేళ్లు నరకం అనుభవించారని.. ఎన్నో కేసులుపెట్టి హింసించారన్నారు.

ఇతర పార్టీ ఎమ్మెల్యే ఉన్నచోట సమన్వయ లోపం కారణంగా సమస్యలు వస్తున్నాయన్నారు. ఎమ్మెల్యే లేనిచోట అక్కడ ఇన్‌చార్జి ప్రతివారం కూర్చుని మాట్లాడుకోవాలని సూచించారు. చట్టపరిధిలోని పనుల కోసం కార్యకర్తలు కార్యాలయాలకు వెళితే పనులు చేయాల్సిందే అని తెలిపారు. తప్పుడు కేసుల ఎత్తివేతకు చర్యలు తీసుకుంటామన్నారు. వైసీపీ సర్పంచ్‌లతో పాటు 10 శాతం వైసీపీ వారు కూడా టీడీపీ సభ్యత్వ కార్డులు తీసుకున్నారని అన్నారు. తప్పుడు కేసులకు సంబంధించి పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రత్యేక విభాగాన్ని సంప్రదించాలని మంత్రి లోకేష్ తెలిపారు.

ఏపీ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఇవాళ అనకాపల్లి జిల్లాలో పర్యటించారు. ఎలమంచిలి నియోజకవర్గ నేతలు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

చంద్రబాబు 35 ఏళ్ల కిందట హెరిటేజ్ అనే విత్తనం నాటారని, మా ఖర్చుల కోసం మేం రాజకీయాలపై ఆధారపడం అని స్పష్టం చేశారు. కార్యకర్తలకు ఉపాధి కల్పించాలని, వారు తమ సొంత కాళ్లపై నిలబడాలని చంద్రబాబు అంటుంటారని లోకేశ్ గుర్తుచేశారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముకలాంటివారని, వారికి ప్రమాద బీమా మరింత పెంచుతామని స్పష్టం చేశారు.

చిన్న చిన్న మనస్పర్థలు వచ్చాయని అలగడం మంచిది కాదని నేతలు, కార్యకర్తలకు హితవు పలికారు. పార్టీలో విభేదాలకు ఫుల్ స్టాప్ పెట్టాలని, కలిసి పనిచేయాలని సూచించారు. తిట్టుకుందాం, కొట్టుకుందాం... కానీ విడాకులు అవుటాఫ్ క్వశ్చన్ అంటూ వ్యాఖ్యానించారు. పార్టీలో నేనే నిరంతరం పోరాడుతుంటాను... పార్టీలో సంస్కరణలు తీసుకురావాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నాను అని వివరించారు. తప్పు అనిపిస్తే ఆఖరికి నన్నయినా నిలదీయొచ్చు... టీడీపీ అంటేనే కార్యకర్తల పార్టీ అని లోకేశ్ ఉద్ఘాటించారు. "చంద్రబాబు అరెస్ట్ బాధ నాలో ఇంకా ఉంది. మంచి రోజులు వచ్చాయని కష్ట కాలాన్ని మర్చిపోకూడదు. కూటమి ధర్మాన్ని నాయకులు, కార్యకర్తలు అందరూ పాటించాలి" అని మంత్రి లోకేశ్ పేర్కొన్నారు.

# ప్రవీణ్ మృతిపై అనుమానాలు

**కాకినాడ :** పాస్టర్ ప్రవీణ్ పగడాల ఎలా చనిపోయారనే ఉత్కంఠ నడుస్తోంది. ప్రమాదమా? చంపేశారా? అనుకోకుండా జరిగిందా? పక్కా ప్లాన్డ్‌గా లేపేశారా? ఇది వాళ్ల పనేనా? ఇలా రకరకాల చర్చలు. ప్రవీణ్ ఒంటిపై గాయాలు ఎలా అయ్యాయి? దాడి చేసి కొట్టారా? కిందపడి గాయపడ్డాడా? బైక్ హెడ్‌లైట్ ఏమైంది? పక్కనుంచి వేగంగా వెళ్లిన ఆ రెడ్ కార్ ఎవరిది? ఇలా మీడియాలో గంటల తరబడి డిబేట్లు. వీ వాంట్ జస్టిస్ అంటూ క్రైస్తవ సంఘాల ఆగ్రహావేశాలు. సంయమనం పాటించాలని అన్నివర్గాల సూచనలు. ఇలాంటి ఉద్రిక్త వాతావరణంలో.. ప్రవీణ్ పగడాల మృతిపై ఏలూరు ఐజీ అశోక్ కుమార్ పెట్టిన ప్రెస్‌మీట్‌తో ఫుల్ క్లారిటీ వస్తుందని అంతా ఆత్రుతగా చూశారు. మీడియా సమావేశం అయితే పెట్టారు కానీ.. అందులో ఇచ్చిన స్పష్టత ఏమీ లేదు. ప్రవీణ్ ఎలా చనిపోయారో పోలీసులు



పసిగట్టలేక పోయారు. పైగా విజయవాడలో ఆ 4 గంటలు ఏం చేశాడు? ఆయన ఒంటిపై గాయాలు ఎలా అయ్యాయి? బుల్లెట్ బండి ఎలా పడింది? అంటూ మరిన్ని డౌట్స్ క్రియేట్ చేసేలా చేసింది. ప్రవీణ్ డెత్ మిస్టరీ ఇప్పటికీ అలానే

## ఏపీ సర్కార్ కీలక ప్రకటన..

-మొదటిపేజీ తరువాయి

ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు.

**ఆ నివేదిక ఆధారంగా..**

ఏపీలో కరువు మండలాలుగా 51 మండలాలను ప్రకటించారు. 37 మండలాల్లో తీవ్రమైన కరువు ఉన్నట్లు ఉత్తర్వుల్లో వెల్లడించారు. 14 మండలాల్లో కరువు ప్రభావం ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు రబీ సీజన్ 2024-25 కరువు మండలాలను వెల్లడిస్తూ ఆర్పీ సిసోడియా ఉత్తర్వులు జారీ చేశారు. ఇటీవల రాష్ట్ర విపత్తుల నిర్వహణ కార్యాలయంలో నిర్వహించిన కరువు ప్రభావ కమిటీ సమావేశంలో జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖలు సమర్పించిన నివేదికలను కరువు ప్రభావ కమిటీ నిశితంగా పరిశీలించింది. వివిధ జిల్లాల నుంచి వచ్చిన నివేదికలను తాము దృష్టిలో ఉంచుకుని, వర్షపాతం లోటు, పంటల నష్టం, భూగర్భ జలాల స్థాయి, వ్యవసాయ స్థితిగతులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నామని సిసోడియా ప్రకటించారు.

## సీఎం చంద్రబాబు మరో కీలక నిర్ణయం..

-మొదటిపేజీ తరువాయి

స్వయంగా కమిటీని ఎంపిక చేశారు. గత వైసీపీ ప్రభుత్వం గంగమ్మ టెంపుల్ కమిటీ పదవులనూ వివాదంలోకి నెట్టింది. దేవాలయం పవిత్రత, ప్రతిష్టత పెంచేలా కమిటీ ఉండాలని సీఎం చంద్రబాబు ఆలోచన చేశారు. దీనిలో భాగంగా స్వయంగా కమిటీని ఎంపిక చేశారు. ఒకటి రెండు రోజుల్లో అధికారికంగా ఉత్తర్వులు వెలువడనున్నాయి. కొత్త కమిటీలో పదిమంది సభ్యుల్లో సామాజిక సమతుల్యతకు సీఎం చంద్రబాబు ప్రాధాన్యం ఇచ్చారు. సభ్యులుగా శారదమ్మ, నరేష్, సింధూ రాజకుమార్, మంజుల మణి, సంతోషమ్మ జయరామ నాయుడు, ఎస్ .మహేష్ ,ఎన్. వినాయకన్, వీణల శరవణన, వి ఏ.లక్ష్మి, జ్యోతిష్‌లను నియమించారు.

## చట్టబద్ధపాలన లేదు

-మొదటిపేజీ తరువాయి

ఖండిస్తున్నా. అధికారపార్టీ అన్యాయాలను ప్రశ్నించినందుకు.. వారి దాడులను వ్యతిరేకించినందుకు వైఎస్సార్‌సీపీకి చెందిన ఓ బీసీ కార్యకర్తను టీడీపీ నాయకులు పొట్టనపెట్టుకున్నారు. అధికార పార్టీ నేతల దారుణాలను అడ్డుకోవడంలో.. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో వైఫల్యం కారణంగానే ఈ ఘటన జరిగింది. కురుబ లింగమయ్య కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. లింగమయ్య కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది" అని వైఎస్ జగన్ అన్నారు.

## కొడాలి నానికి తీవ్ర అస్వస్థత

**నాలుగు వాల్వుల్లో మూడు మూసుకుపోవడంతో క్లిష్టం**

**విజయవాడ :** వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కొడాలి నానిని అత్యవసరంగా ముంబైకి తరలించారు. హైదరాబాద్ నుంచి ఎయిర్ అంబులెన్స్ లో ఆయనను ముంబైలోని బ్రీచ్ క్యాండి ఆస్పత్రికి తరలించారు. కొడాలి నాని గుండెలో మూడు వాల్వ్‌లు మూసుకుపోవడంతో ఆయనకు అత్యవసరం చికిత్స చేయాల్సి ఉంది. ఆ మూడు వాల్వ్‌లకు స్టంట్స్ వేయాలా లేకపోతే బైపాస్ సర్జరీ చేయాలా అన్నది వైద్యులు నిర్ణయించనున్నారు. ముంబైలోని గుండె వైద్య నిపుణులు రమాకాంత్ పాండేతో కొడాలి నానికి ఆపరేషన్ చేయించాలని కుటుంబసభ్యులు నిర్ణయించారు. కొడాలి నాని వారం రోజుల కిందట గుండెల్లో మంటగా అనిపించడంతో ఆస్పత్రిలో చేరారు. అయితే ఆయన టీం మాత్రం కొడాలి నానికి గుండెపోటు రాలేదని కేవలం గ్యాస్ట్రిక్ సమస్య వల్లనే ఆస్పత్రిలో చేరారని.. టెస్టుల తర్వాత డిశ్చార్జ్ అవుతారని ప్రకటించారు. అయితే ఆయన డిశ్చార్జ్ కాలేదు. గుండెల్లో మూడు వాల్వ్ లు పూడుకుపోవడం తో ఏదో ఒకటి చేయాల్సిందేనని వైద్యులు చెప్పడంతో ఆపరేషన్ కు సిద్ధమయ్యారు. ఎంత ఖర్చు అయినా పర్వాలేదని ఆపరేషన్ సక్సెస్ కావడం ముఖ్యమని భావిస్తున్నారు. కొడాలి నాని వ్యక్తిగత ఆహారపు అలవాట్ల వల్ల.. ఆపరేషన్ కు ఆయన శరీరం సహకరించే స్థితికి ముందుగా తీసుకు రావాల్సి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. గుండెపోటుతో ఆస్పత్రిలో చేరిన కొడాలి నానికి అనేక సమస్యలు ఉన్నట్లుగా పరీక్షల్లో తేలినట్లుగా చెబుతున్నారు. గుండెలో ఉండే 4 వాల్వ్ లలో 3 నాళాలు పూడుకుపోయాయి. అప్పుడే కిడ్నీ సమస్యలు కూడా బయట పడడం జరిగిందని కుటుంబసభ్యులు చెబుతున్నారు. గుండెలో మూడు వాల్వ్‌లు పని చేయకపోవడం అత్యంత ప్రమాదకరం. అందుకే అత్యవసరంగా చికిత్స చేయాలని నిర్ణయించారు. కిడ్నీ సమస్యల కారణంగా ఆపరేషన్ క్లిష్టంగా మారినట్లుగా భావిస్తున్నారు. ముంబైలో మెరుగైన వైద్య సదుపాయాలతో పాటు.. నిపుణులైన వైద్యులు ఉంటారని.. గుండె ఆపరేషన్ ను కిడ్నీ సైతం తట్టుకునేలా చేసి.. సక్సెస్ చేస్తారని అంటున్నారు. ఈ క్రమంలో ఆయనకు ప్రత్యేక విమానంలో ముంబైకి తరలించాలని నిర్ణయించారు. ఆయనతో పాటు ఎనిమిది మంది కుటుంబసభ్యులు కూడా ముంబైకి వెళ్లారు. కొడాలి నాని వయసు 53 ఏళ్లు మాత్రమే. అయితే ఆయన వ్యక్తిగత ఆహారపు అలవాట్లు కారణంగా గుండెకు, కిడ్నికి సమస్యలు వచ్చినట్లుగా అనుమానిస్తున్నారు. మొదట్లో జూనియర్ ఎన్టీఆర్ కు సన్నిహితుడిగా ఉండేవారు. జూ.ఎన్టీఆర్ హీరో అయిన తర్వాత ఆయనతో ఒకటి రెండు సినిమాలు తీశారు. నందమూరి హరికృష్ణతో సన్నిహితంగా ఉండేవారు. ఎన్టీఆర్ సిఫారసుతోనే ఆయన గుడివాడ టీడీపీ టిక్కెట్ దక్కించుకున్నారు. అయితే తర్వాత టీడీపీ నుంచి బయటకు వచ్చి ఆయన చంద్రబాబును.. ఆయన కుటుంబాన్ని ఘోరంగా తిట్టడం ప్రారంభించారు. దాంతో ఆయన టీడీపీ క్యాడర్‌కు బద్ధశత్రువుగా మారారు

## అమరావతిలో చంద్రబాబు సొంత ఇల్లు

**9న శంకుస్థాపన**

**విజయవాడ :** ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అమరావతిలో భూమి కొనుగోలు చేశారు. వెలగపూడికి సమీపంలో ఇ-6 రోడ్ లో ఐదు ఎకరాల భూమిని ఆయన కొంతకాలం క్రితం కొన్నారు. ఏప్రిల్ 9న అక్కడ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేయబోతున్నారు. ఏప్రిల్ 15 తర్వాత అమరావతి పనుల నిర్మాణానికి సంబంధించిన పనులు ప్రారంభం కాబోతున్నాయి. ఆరేళ్లగా ఆగిపోయిన ఈ పనులకు ప్రధాని మోదీ మరోసారి శంకుస్థాపన చేయబోతున్నారు. దానికంటే ముందుగానే తన సొంత ఇంటి నిర్మాణానికి భూమి పూజ జరిపించాలని చంద్రబాబు భావిస్తున్నారు.రాష్ట్ర విభజన జరిగినప్పటి నుంచి చంద్రబాబుపై విపక్షాలు ఎక్కుపెట్టిన ప్రధానమైన విమర్శ ఆయనకు అమరావతిలో సొంత ఇల్లు లేదని. ప్రస్తుతం ఆయన ఉంటున్న ఉండవల్లిలోని నివాసం పారిశ్రామికవేత్త లింగమనేని రమేష్‌కు చెందినదని వారి ఆరోపణ. అదే సమయంలో వైసీపీ అధ్యక్షుడు తాడేపల్లిలో తన సొంత ఇల్లు నిర్మాణం చేశారు. 2019కి ముందే గృహప్రవేశ కార్యక్రమం కూడా పూర్తి చేశారు. అప్పట్లో వైసిపి ఇదే అంశాన్ని హైలైట్ చేస్తూ అమరావతిలో చంద్రబాబుకు సొంతిల్లు లేదనీ హైదరాబాదులోనే నివాసం ఉంటూ ఇక్కడ రాజకీయాలు నడిపిస్తున్నారంటూ చంద్రబాబును విమర్శించేవారు.2024 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాక ప్రస్తుతం చంద్రబాబు నివాసం ఉంటున్న ఉండవల్లి ఇంటిని ముఖ్యమంత్రి నివాసంగా గుర్తిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అంతేకాకుండా వెలగపూడి లోని సెక్రటేరియట్ వెనకాల ఐదు ఎకరాల 20 సెంట్ల భూమిని కొనుగోలు చేశారు. ఎమి కాలేజీకి దగ్గర్లో ఉన్న ఈ స్థలంలో చంద్రబాబు ఇంటికి సంబంధించిన నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఏప్రిల్ 9న భూమి పూజ చేయడానికి ముహూర్తం నిర్ణయించినట్టు తెలుస్తుంది. ఇప్పటికే ఇంజనీర్లు ఆ స్థలంలోని మట్టిని పరీక్ష చేశారు. అక్కడ ఇంటి నిర్మాణానికి అనువుగా ఉంటుందా లేదా అనే టెస్టులు కూడా పూర్తయ్యాయి.వెలగపూడి సచివాలయానికి, ఎమి కాలేజీకి, హైకోర్టు మధ్యలో ఉన్న ఈ స్థలం అమరావతి కోర్ క్యాపిటల్‌కి సెంటర్‌గా ఉండబోతుంది. దానితో ఈ ఏరియా రూపు రేఖలే మారిపోతాయని స్థానికులు అంటున్నారు. ఏకంగా ఏపీ ముఖ్యమంత్రి తన సొంత ఇంటి కోసం తమ స్థలాల మధ్యలోనే కొంత ఏరియాను కొనడం అక్కడ ఆయన నివాసం రావడం వల్ల రియల్ ఎస్టేట్‌పరంగా కూడా తమ భూములకు మంచి రెట్లు వస్తాయని స్థానిక గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## అక్రమ మైనింగ్ కేసులో కాకాని అరెస్టు?

-మొదటిపేజీ తరువాయి

కేసు గురించి పూర్తి సమాచారం ఇస్తున్నట్లు వైఎస్ఆర్సిపి నాయకులు ఆరోపణ. దీనిపై కాకాని గోవర్ధన్ రెడ్డిని రెండు మూడు రోజుల లోపల పోలీసులు అరెస్టు చేస్తారని అటు వైఎస్సార్సీపీలో, ఇటు వైఎస్ఆర్సిపి పార్టీ వర్గాల్లో ఎక్కడ పట్టిన అదే మాట వినిపిస్తుంది. ఇప్పటికే ఆయన ప్రత్యేకించి సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, అతని అనుచరులు కాకాని గోవర్ధన్ రెడ్డి పై పలు స్టేషన్లో పలు అక్రమాలపై ఫిర్యాదులు చేయడం జరిగింది. ఈ ఫిర్యాదుల విషయం అటు ఉంటే ఖచ్చితంగా ఈ కేసు విషయంలో కాకాని గోవర్ధన్ రెడ్డి అరెస్ట్ అవుతారని చర్చ జరుగుతోంది, ఏది ఏమైనా అప్పటికి దీనిపై ముందస్తుబేలుగా హైకోర్టులో కాకాని గోవర్ధన్ రెడ్డి జుట్టు వేయడం జరిగింది. అది మంగళవారం జడ్జిమెంట్ ఇవ్వనున్నారు. తదుపరి జడ్జిమెంట్ ప్రకారం కాకాని గోవర్ధన్ రెడ్డి అరెస్ట్ అవుతారా అన్న సమాచారం జిల్లాలో ప్రతి ఒక్కరు నోటా వినబడుతుంది.

## ఎమ్మెల్యే ఉగ్ర , ఎరిక్షన్ తో కలసి

# దివాకరపురం లో ఏర్పాట్లను పర్యవేక్షించిన బైరెడ్డి, దారపనేని



**కనిగిరి మార్చి 31 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పిసి పల్లి మండలంలోని దివాకరపురం లో ఈనెల రెండవ తేదీ శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి కృషితో మంత్రివర్యులు నారా లోకేష్, రిలయన్స్ సంస్థల ఎనర్జీ విభాగం అధ్యక్షులు అనంత్ అంబానీ దివాకరపురానికి రానున్న సందర్భంగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, ఉదయగిరి టిడిపి సీనియర్ నాయకులు చంద్ర ఉమామహేశ్వరరావు సభా స్థలిలో జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి వై పాలెం టిడిపి ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తో కలిసి పర్యవేక్షించారు. రిలయెన్స్ బయోగ్యాస్ ప్లాంటు కనిగిరి నియోజకవర్గంలో ఏర్పాటు చేయడం అభినందనీయమని, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని, రాష్ట్రంలో ఐదేళ్లలో 11వేల మెట్రి టన్నుల సిబిజిని ఉత్పత్తి చేసేందుకు సంకల్పంతో ఉన్నానని, మూడున్నర లక్షల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని రిలయన్స్ సంస్థ స్పష్టం చేసిందని, అందులో భాగంగా ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గ పరిధిలో బయోగ్యాస్ ప్లాంటు ఏర్పాటుకు రాష్ట్ర మంత్రివర్యులు లోకేష్ తో కలిసి అనంత్ అంబానీ శంకుస్థాపన చేయడం ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి నియోజకవర్గం కోసం చేస్తున్న కృషి అభినందనీయమని నియోజకవర్గ ప్రజలు కొనియాడుతున్నారు. పామూరు మాజీ సర్పంచ్ కావిటి వెంకటసుబ్బయ్య, సి ఎస్ పురం టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బొమ్మన బోయిన వెంగయ్య, వెంకటాద్రి,తోడేటి గోపి, బొబ్బురి రమేష్ , మన్నేపల్లి శ్రీను, ప్రముఖ బిల్డర్ శ్రీనివాస వర్మ,యరసింగ్ రాయుడు, మట్లె రాహుల్ యాదవ్, పలువురు అధికారులు, కనిగిరి నియోజకవర్గం టిడిపి నాయకులు తదితరులు వారి వెంట ఉన్నారు.

# మాధవ్ ప్రకాష్ చావుతో కుల రాజకీయాలు చేస్తారా..


- ఐదేళ్లు ఎమ్మెల్యే, ఎంపీగా చేశారు.. కనీస విజ్ఞత ఉందాలి
- ప్రకాష్ రెడ్డి, గోరంట్ల మాధవ్ పై పరిటాల సునీత ఆగ్రహం
- పాపిరెడ్డిపల్లి ఘటనలో ఒక వ్యక్తి చనిపోవడం బాధాకరం
- ఆ కుటుంబానికి అండగా ఉందాం కలసి రండి
- ఘటన జరిగిన వెంటనే పోలీసులు దాడి చేసిన వ్యక్తిని అరెస్ట్ చేశారు
- పరిటాల పేరు వాడితేనే మీకు రాజకీయ భవిష్యత్ ఉంటుందా



**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 31:** రాప్తాడు నియోజకవర్గం లో ఏం జరిగినా రాజకీయ లబ్ధి కోసం ఆరాటపడుతున్నారని ఇది దుర్మార్గమైన చర్య అని హత్యని అడ్డం పెట్టుకొని కుల రాజకీయాలు చేస్తారా ఇదేమి రాజకీయం అంటూ రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు ఎమ్మెల్యే, ఎంపీగా పని చేసిన తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, గోరంట్ల మాధవ్ కనీస విజ్ఞత లేకుండా వ్యవహరిస్తున్నారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు . రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి ఘటనలో తమ కుటుంబంపై చేస్తున్న ఆరోపణల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. పాపిరెడ్డిపల్లి గ్రామంలో జరిగిన సంఘటన బాధాకరమని.. ఒక వ్యక్తి చనిపోతే ఆ కుటుంబం ఎంత బాధపడుతుందో అది మాకు బాగా తెలుసన్నారు. గతంలో నా భర్త, మామ, పరిటాల హరిని కోల్పోయి ఎంత బాధ పడ్డామో మాకు తెలుసన్నారు. గ్రామంలో ఉగాది పండుగ రోజు జరిగిన ఒక సంఘటనతో ఆవేశంలో ఆయన పై జరిగిన దాడిలో బ్రెయిన్ డెడ్ తో చనిపోయాడన్నారు. ఇక్కడ చనిపోవాలని దాడి చేసిన సంఘటన కాదని.. రాజకీయాలకు, పార్టీలు, కులాలకు అసలు సంబంధమే లేదన్నారు. దీనిని అడ్డం పెట్టుకుని పరిటాల కుటుంబాన్ని టార్గెట్ చేశారన్నారు. చనిపోయిన వ్యక్తి ఇంటి పేరు వదిలేసి కురుబ లింగమయ్య అంటూ ఆ కులాన్ని రెచ్చగొడుతున్నారని ధ్వజమెత్తారు. గతంలో ప్రకాష్ రెడ్డి ఆత్మకూరులో ఒక వ్యక్తి తన వ్యక్తిగత కారణాలతో హత్యకు గురైతే.. దాన్ని కూడా మాపై నెట్టారన్నారు. గత 15ఏళ్లుగా కులాల్ని అడ్డం పెట్టుకుని నువ్వు రాజకీయాలు చేయడం అంతా చూశారన్నారు. రాప్తాడులో సీటు కోసం మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి గొడవలు పడుతూ.. ప్రతిదీ మాకు ఆపాదిస్తున్నారన్నారు. పరిటాల కుటుంబం పేరు చెబితేనే పెద్ద సైకో దృష్టిలో పడుతామన్న ధ్యాస తప్ప వారికి వేరే లేదన్నారు. వారి పార్టీలో ఏం చేసుకున్నా ఫర్వాలేదు కానీ.. మా కుటుంబానికి, పార్టీకి ప్రతిదీ అంటగట్టడం సరైంది కాదన్నారు. కక్షసాధింపులు అంటూ ప్రతిసారి విమర్శలు చేస్తున్నారని.. మీరు గత ఐదేళ్లలో చేసిన దాన్ని మనసులో పెట్టుకుని ఇప్పుడు అలా చేసి ఉంటే.. మీరు ఒక్క రోజు కూడా తట్టుకుని ఉండేవారా అని ప్రశ్నించారు. మీ అన్న మా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని, మా మంత్రి లోకేష్ ను ఎంతగా పచ్చిబూతులు తిట్టాడని దాని పై మేము కక్ష సాధించాలనుకుంటే ఏమయ్యోవారో చూసుకోవాలన్నారు. కురుబలు, బోయలు మా కుటుంబ సభ్యుల్లాంటి వారని.. కులాలతో రాజకీయాలు చేయాల్సిన ఖర్మ మీలాగా మాకు పట్టలేదని పరిటాల సునీత స్పష్టం చేశారు. పాపిరెడ్డిపల్లి ఘటనలో తప్పు ఎవరిదైనా సరే.. మా బంధువులని మేము వెనుకేసుకుని రాలేదని.. ఇప్పటికే ఒకర్ని అరెస్ట్ చేశారన్నారు. బాధిత కుటుంబాన్ని ఆదుకునేందుకు ముందుకు రాకుండా.. శవ, కుల రాజకీయాలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఆ కుటుంబానికి సాయం చేసేందుకు మేము కూడా సిద్ధంగా ఉన్నామని పరిటాల సునీత అన్నారు...

## అరాచక శక్తులను ఉక్కు పాదంతో అణచివేస్తాం

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత



**అంకుశం ప్రతినిధి పెనుకొండ మార్చి 31:** రాజకీయ, వ్యక్తిగత కక్షల పేరుతో సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదని, అరాచక శక్తులను ఉక్కు పాదంతో అణచివేస్తామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ సవిత హెచ్చరించారు.

వ్యక్తిగత ఘర్షణలకు రాజకీయ రంగు పులిమి సమాజంలో అల్లకల్లోలం సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అభివృద్ధికి, సంక్షేమానికి విఘాతం కలిగిస్తూ, హత్యలకు, దౌర్జన్యాలకు పాల్పడిన వారు ఎంతటివారైనా ఉపేక్షించొద్దని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ వి.రత్నకు మంత్రి సవిత ఆదేశించారు. రామగిరి మండలం పాపిరెడ్డి పల్లిలో జరిగిన వ్యక్తిగత ఘర్షణలో కురుబ లింగమయ్య గాయపడి, అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. లింగమయ్య మృత దేహాన్ని స్వగ్రామానికి తీసుకొస్తుండగా, మార్గం మధ్యలో మంత్రి సవిత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఘర్షణలో లింగమయ్య మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇద్దరు వ్యక్తుల మధ్య జరిగిన ఘటనకు రాజకీయ రంగు పులమడం సరికాదన్నారు. ఈ మేరకు సోమవారం మంత్రి సవిత ఒక ప్రకటన విడుదల చేశారు. విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు నాయుడు పాలనా దక్షతతో ఇపుడిపుడే రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు విస్తృతంగా జోరందు కున్నాయన్నారు. ఇటువంటి సమయంలో సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించడం సరికాదన్నారు. రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలకు తావే లేదన్నారు. అరాచక శక్తులను ఉక్కు పాదంతో అణచివేస్తామని హెచ్చరించారు. ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, సమాజంలో అశాంతికి కారణమయ్యే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ రత్నను మంత్రి సవిత ఫోన్లో ఆదేశించారు. అరాచక శక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి గాసిప్ లూ నమ్మొద్దని, ప్రభుత్వానికి, పోలీసులకు సహకరించాలని మంత్రి సవిత కోరారు.

## సంసిద్ధ్ ఇంటర్నేషనల్

# స్కూల్‌లో గ్రాడ్యేషన్ డే వేడుకలు






**అంకుశం న్యూస్ విశాఖపట్నం - ఆగస్టు 31 :** విశాఖపట్నంలోని సంసిధ్ ఇంటర్నేషనల్ స్కూల్ 2024-25 విద్యా సంవత్సరం ముగింపు సందర్భంగా గ్రాడ్యేషన్ డే వేడుకలను ఉత్సాహంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం చిన్నారి గ్రాడ్యేట్లకు , వారి గర్వంతో నిండిన తల్లిదండ్రులకు, గురువులకు చిరస్మరణీయంగా నిలిచింది. ప్రీ-ప్రైమరీ విభాగానికి చెందిన కిండర్‌గార్టెన్ విద్యార్థులు నృత్యం, సంగీత ప్రదర్శనలతో తమ ప్రతిభను ఆవిష్కరించారు. వీరి ఆత్మవిశ్వాసం మరియు ప్రతిభను చూసి ప్రేక్షకులు మంత్ర -ముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శ్రీమతి జి. భారతి, వైస్ ప్రిన్సిపాల్ ఆర్.ఎస్. శెట్టి, సమన్వయకర్తలు ఎం. శ్రీనివాస రావు, సుమ ప్రియా, అశ్విని హాజరై చిన్నారులకు గ్రాడ్యేషన్ సర్టిఫికేట్లను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమం లో తల్లి తండ్రుల తరుపున సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతి రావు మాట్లాడుతూ స్కూల్ యాజమాన్యం నిర్వహించిన గ్రాడ్యేషన్ కార్యక్రమం విద్యార్థులలో ఆలోచనా శక్తిని పెంపొందించి చదువుల్లో ముందడుగు వేయడానికి దోహదపడుతుందన్నారు. సర్టిఫికేషన్ అందుకున్న చిన్నారులను అభినందించారు. ఈ కార్యక్రమం, విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో మరియు వారిని ప్రోత్సహించడంలో స్కూల్ అంకితభావాన్ని మరోసారి రుజువు చేసింది. ఈ కార్యక్రమం లో చిరంజీవులు వేదుల కార్తికేయ, జితేంద్ర, కలిదా,అశ్రీమాలు తమ యాంకరింగ్ తో తల్లిదండ్రులను,ఆహూతులను

## ప్రభుత్వం హెూమియో వైద్యశాలను ప్రారంభించిన మంత్రి సుభాష్,ఎమ్మెల్యేలు నల్లమిల్లి, వేగుళ్ళ





**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 31:** అనపర్తి మండలం రామవరంలో ప్రభుత్వం హెూమియో వైద్యశాలను ప్రారంభించిన కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్ వేగుళ్ళ జోగేశ్వరరావు, అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, యువ నాయకులు నల్లమిల్లి మనోజ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం కూటమి నాయకులు, అనపర్తి, బిక్కవోలు, పెదపూడి, రంగంపేట మండలాల కూటమి నాయకులు, తెలుగు మహిళలు,రామవరం గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయ విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే సత్తి



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 31:** పెదపూడి మండలం కరకుదురు గ్రామంలో బృందావన్ కాలనీ నందు శ్రీ శ్రీ శ్రీ సత్తెమ్మ తల్లి ఆలయం విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం కన్నుల పండుగగా నిర్వహించబడింది. ఈ విగ్రహ ప్రతిష్ట మహెూత్సవంలో అనపర్తి నియోజకవర్గ వైయస్ఆర్‌సీపీ సమన్వయకర్త , మాజీ శాసనసభ్యులు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉండ్రు సత్యనారాయణ(రాష్ట్ర హితకారిని మాజీ డైరెక్టర్) , పెమ్మనపూడి గోవిందరాజు(కరకుదురు గ్రామ కన్వీనర్) ,వల్లూరి పట్టాభి , ఎండ్రు సుబ్బారావు , ఆలయ కమిటీ సభ్యులు అల్లం బాబులు , మద్దూరి ఆదినారాయణ , కర్రి బుజ్జి , అడపా రాము తదితరులు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైయస్ఆర్‌సీపీ) నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేసవి మజ్జిగ చలివేంద్రం ప్రారంభించిన మంత్రి తండ్రి సత్యం



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 31:** పవిత్ర రంజాన్ పర్వదినాన ముస్లిం సోదరులు ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని కూటమి పార్టీ సీనియర్ నాయకులు, మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం సోమవారం ప్రారంభించారు. వేగాయమ్మ పేట గ్రామంలో ముస్లిం సోదరులు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం పట్ల వాసంశెట్టి సత్యం గారు చలివేంద్రం నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. మండు వేసవిలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకు, ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు ఈ చలివేంద్రం ఎంతగానో దోహదపడుతుందన్నారు. వీరిని ఆదర్శంగా తీసుకుని రామచంద్రపురం నియోజకవర్గంలో మరిన్ని చలివేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందని ఈ సందర్భంగా సత్యం గారు సూచించారు. ఆయన చేతుల మీదుగా పలువురికి మజ్జిగ పంపిణీ చేసి ప్రయాణికుల దాహార్తిని తీర్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

## పావని స్కానింగ్ సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి సుభాష్,మాజీ ఎమ్మెల్యే సత్తి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 31:** రామచంద్రపురం లో పావని స్కానింగ్ సెంటర్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ ప్రారంభోత్సవంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పావని స్కానింగ్ సెంటర్ లో సిటీ స్కాన్ ని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ప్రారంభోత్సవం చేసారు.

## శ్రీ సత్తెమ్మ తల్లి నూతన ఆలయం విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 31:** పెదపూడి మండలం కరకుదురులో శ్రీ సత్తెమ్మ తల్లి నూతన ఆలయం విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం సందర్భంగా అమ్మ వారిని దర్శించుకున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గ,మండల,గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మడికి అంతరాష్ట్ర కూరగాయల మార్కెట్ సమయాల్లోమార్పులు





**ఉదయం 5 గంటలకు, మధ్యాహ్నం ఒంటి గంట వరకు మాత్రమే**

**మార్పులు అతిక్రమిస్తే 2 వేలు జరిమానా**

**ఏప్రిల్ 1 నుంచి అమలు**

**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 31:** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం మడికి నాలుగు లైన్ల జాతీయ రహదారి చెంతనున్న అంతర్రాష్ట్ర కూరగాయల మార్కెట్ వేళలను మార్పు చేసినట్లు ఆ మార్కెట్ కమిటీ అధ్యక్షులు పాలూరి సత్తిబాబు ఒక ప్రకటనలో వెల్లడించారు. ఉదయం 5 గంటల నుంచి ఈ మార్కెట్లో కొనుగోలు అమ్మకాలు జరుగుతాయి. అలాగే మధ్యాహ్నం ఒంటిగంట నుంచి తిరిగి మార్కెట్ ప్రారంభం అవుతుంది. రోజుకు రెండు సార్లు ఈ మార్కెట్ నిర్వహించబడుతుంది. ఈ మారిన వేళలు ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తాయని సత్తిబాబు తెలిపారు. ఈ వేళలు పాటించకుండా రైతులు లేదా వ్యాపారాలు మార్కెట్లో అమ్మకాలు,కొనుగోలు చేస్తే రూ.2 వేలు జరిమానా విధిస్తున్నట్లు వారు హెచ్చరించారు. ఇప్పటివరకు ఈ మార్కెట్లో వేలాపాల లేకపోవడం వల్ల అటు రైతులకు ఇటు కొనుగోలుదారులకు సమన్వయం కుదరక ఇరువురికి నష్టం వాటిల్లుతుంది. ఈ విషయాన్ని గుర్తించిన మార్కెట్ కమిటీ వారు ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు.ఈ మార్కెట్ కు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల నుంచి పెద్ద ఎత్తున కూరగాయలను రైతులు తీసుకొస్తారు. అలాగే వీటికి కొనే వ్యాపారస్తులు కూడా వివిధ జిల్లాలు, దూర ప్రాంతాల నుంచి ఇక్కడికి వస్తుంటారు. ఖచ్చితమైన సమయాలు ఇప్పటివరకు పాటించకపోవడం వల్ల రైతుల ఎప్పుడు కూరగాయలు తేవాలో కొనుగోలుదారులు ఎప్పుడు రావాలో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. అందుకనే ఈ సమయాలను నిర్ణయించామని ఆ సమయాల్లోనే అమ్మకాలు కొనుగోలు జరుగుతాయని మార్కెట్ కమిటీ అధ్యక్షులు సత్తిబాబు వివరించారు.దూర ప్రాంతాల నుంచి వచ్చే రైతులు,వ్యాపారస్తులు ఈ మారిన వేళలను గుర్తించాలని ఆయన సూచించారు.

# ప్రతి ముస్లిం ఆర్థికంగా, బాగుండాలన్నదే ప్రభుత్వ ప్రయత్నం

**రంజాన్ సందర్భంగా ధర్మవరం టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్**

**ధర్మవరం ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు**

**ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన శ్రీరామ్**





**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 31:**ప్రతి ముస్లిం కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా బాగుండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. రంజాన్ సందర్భంగా ధర్మవరం పట్టణంలోని ఈద్గా మైదానంలో జరిగిన సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. మత పెద్దల సందేశాన్ని ఆయన విన్నారు. అనంతరం ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ పవిత్రమైన రంజాన్? మాసంలో నిబద్ధతతో నెల రోజుల పాటు ఉపవాస దీక్షలు చేస్తూ నియమ నిష్టలతో గడిపారన్నారు. నెల రోజులు ఎంతో నిష్ఠతో ఉపవాసాలు ఉండి.. ఆకలిదప్పుల విలువ తెలుసుకొని.. పవిత్రంగా జరుపుకునే ఈద్ ఇదని పేర్కొన్నారు. సహనం, త్యాగం, జాలి, దయ, సేవాగుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలనే దృఢ సంకల్పంతో..పిల్లలు, యువతకు దిశా నిర్దేశం చేసిన మాసం ఇది అన్నారు. మహమ్మద్ ప్రవక్త ఆదేశానుసారం.. అనాది నుంచి నేటి వరకు ఫిత్రా పేరిట ఆహారం, వస్త్రాలు, నగదు రూపంలో పేదలకు సాయం చేస్తూ వస్తోన్న సంప్రదాయం ఎంతో గొప్పదన్నారు. ప్రభుత్వం ముస్లిం మైనార్టీల కోసం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేస్తోందన్నారు. వారు ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రోత్సాహకాలు అందిస్తోందని శ్రీరామ్ అన్నారు.

# ఒంటిమిట్ట శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పనుల పరిశీలన





**అంకుశం న్యూస్ కడప మార్చి 31:** ఒంటిమిట్ట ఏకశిలానగరంలో ఏప్రిల్ 05 నుండి ఏప్రిల్ 15 వరకు జరుగనున్న శ్రీ కోదండరామ స్వామి ఆలయం శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల పనులను టిటిడి జేఈవో వి వీరబ్రహ్మం పరిశీలించారు. వైఎస్సార్ కడప జిల్లా కలెక్టర్ డా.చెరుకూరి శ్రీధర్, ఎస్పీ ఈ జీ అశోక్ కుమార్ లతో కలసి సోమవారం కల్యాణ వేదిక ప్రాంగణాన్ని టిటిడి జేఈవో పరిశీలించారు.

ఈ సందర్భంగా జేఈవో వి. వీరబ్రహ్మం అధికారులకు పలు సూచనలు చేశారు. ముందుగా కల్యాణ వేదిక ప్రాంగణానికి చేరిన జేఈవో ఏప్రిల్ 11న జరుగనున్న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి జరుగుతున్న పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కల్యాణ వేదిక పక్కన ఉన్న పీఏసీ బిల్డింగ్ పనులను పరిశీలించారు. ఏప్రిల్ 11వ తేదీన ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు కడప ఎయిర్ పోర్ట్ నుండి ఒంటిమిట్ట కల్యాణ వేదిక ప్రాంగణానికి చేరుకోనున్న నేపథ్యంలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రానున్న మార్గాలలో ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీలతో చర్చించారు. బాకారాపేటలో పార్కింగ్ రోడ్ డైవర్షన్ మార్గాలను, భక్తులు ప్రవేశించే, నిష్క్రమణ మార్గాల్లో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ముందస్తుగా ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్యాలరీలలో భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, అన్నప్రసాదాలు, సీతారాముల కళ్యాణం ముత్యపు తలంబ్రాలు ప్యాకెట్లు పంపిణీ చేసేందుకు యంత్రాంగాన్ని సిద్ధం చేసుకోవాలని సూచించారు. భక్తుల సౌకర్యార్థం కంట్రోల్ రూమ్ ల ఏర్పాటు, అత్యవసర పరిస్థితుల్లో గ్యాలరీల నుండి బయటకు వచ్చేలా అత్యవసర మార్గాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కల్యాణ వేదిక ప్రాంగణం వద్ద పెండింగ్ పనులు, మరమ్మతులు సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, దాదాపు 2 వేల మంది పోలీసు సిబ్బందితో భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఎలాంటి తొక్కిసలాటలకు అవకాశం లేకుండా క్షేత్ర స్థాయిలో పటిష్టంగా ఏర్పాట్లు చేయనున్నట్లు వెల్లడించారు. కల్యాణ వేదిక ప్రాంతంలో జిల్లా కలెక్టర్ ఇచ్చిన పలు సూచనలకు తగ్గట్లుగా అత్యవసర వైద్య సేవలు, అంబులెన్సులు, అగ్నిమాపక, పోలీసు, అన్నప్రసాదాలు పంపిణీకి ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేయాలని జేఈవో సూచించారు. అనంతరం పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ, పోలీసు, టిటిడి అధికారుల సమావేశంలో శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో టిటిడి సీఈ సత్యనారాయణ, ఎస్ ఈలు వేంకటేశ్వర్లు, మనోహర్, కడప ఆర్డీవో జాన్ ఎర్విన్, జమ్మలమడుగు ఆర్డీవో శ్రీమతి సాయి శ్రీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అనంత కు చేరుకున్నఇంచార్జ్ మంత్రి టీజీ భరత్

**జిల్లా అధ్యక్షుడితో కలిసి మంత్రికి ఘన స్వాగతం**



**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 31:** అనంతపురం జిల్లా ఇంచార్జ్ మంత్రి, రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ ను అనంతపురం అర్బన్ నియోజకవర్గ నాయకులు కలిశారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ తో కలిసి ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి యువ నాయకుడు సుందర్ ఇతర నాయకులు మంత్రిని కలిశారు. నగరంలోని ఓ కార్యక్రమంలో పాల్గొనేందుకు మంత్రి రాగా ఆర్.అండ్.బి అతిథి గృహంలో మంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అర్బన్ నియోజకవర్గంలో రాజకీయాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి మంత్రితో చర్చించారు. ఇప్పటికే ఎమ్మెల్యే దగ్గుపాటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి తమ దృష్టికి తీసుకు వచ్చారని త్వరలోనే అవి పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి టీజీ భరత్ తెలిపారు. మంత్రికి అర్బన్ నియోజకవర్గ నాయకులు ఘనంగా సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు తాటి మధు, కృష్ణం రఘు, టిడిపి నాయకులు సిరిశాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పుష్కర అవార్డు అవార్డుకు ఎంపికైన చాత్రాతి రూపిక



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 31:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉగాది వేడుకలును ఘనంగా అత్యంత వైభవంగా న్యూఢిల్లీ ఆంధ్రప్రదేశ్ భవన్ లో నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లాల నుండి ఎంపిక చేసిన మొత్తం 35 మంది కళాకారులచే కూచిపూడి నృత్య ప్రదర్శన ఇవ్వడం జరిగినది. తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నుండి ఏకైక నర్తకి చాత్రాతి రూపిక ను ఎంపిక చేయడం ఎంతో గర్వకారణం అని రెడ్డి సురేష్ శర్మ తెలియజేశారు . ఈ సందర్భంగా రెడ్డి సురేష్ శర్మ తన అభినందనలు తెలియజేసి రూపిక ఎన్నో ప్రదర్శనలు రాష్ట్రస్థాయి జాతీయస్థాయిలో ఇచ్చి నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే ప్రతిష్టాత్మక ఉగాది పుష్కర అవార్డు అవార్డును లావు అగర్వాల్ చేతుల మీదగా తీసుకోవడం ఎంతో ఆనందకరమైన విషయమని తెలియజేశారు

## వేద పండితుడు రెడ్డి సురేష్ శర్మ సత్కరించిన పోతంశెట్టి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 31:** నూతన తెలుగు సంవత్సరం విశ్వావసు నామ సంవత్సరం అందరికీ శుభాలు కలుగజేస్తుందని వేద పండితుడు రెడ్డి సురేష్ శర్మ అన్నారు. స్థానిక శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలోను గ్రామ దేవత శ్రీ వీరులమ్మ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని పంచాంగ శ్రవణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది వేద ఘోష తో దేవాలయాలు మారు మోగిపోతాయని ప్రజల్లో భక్తి భావం పెరుగుతుందన్నారు విశ్వ వసు నామ సంవత్సరం సకల జనులకు శ్రేయస్సు నిచ్చే దిశగా ఉంటుందన్నారు. ఈ సంవత్సరంలో పుట్టిన వారు చాలా తెలివిగల వారు అవుతారు పౌల్ట్రీ పరిశ్రమ అభివృద్ధి భూమి విలువలు పెరుగుట రెడీమేడ్ బట్టల వ్యాపారం బాగుండును అక్కడక్కడ ప్రతిపక్షనాయకులు పుంజుకుంటారు. ఉండును ఎలక్ట్రికల్ వాహనాలకి గిరాకీ ఉండను కార్ల వ్యాపారం మూడు పూలు ఆరు కాయలుగా ఉండును. పాడి పరిశ్రమలు అభివృద్ధి చెందును బంగారం వెండి ధరలు బాగా పెరుగును రాజకీయ నాయకులకు ప్రజా వ్యతిరేకత పెరుగును భారతదేశానికి నలువైపుల నుంచి ప్రమాదం పొంచి ఉంది కొత్త అంటు వ్యాధులు రావచ్చు ఆయన పంచాంగ శ్రవణంలో వివరించారు. ఈ సందర్భంగా పండితుడు రెడ్డి సురేష్ శర్మను ఆలయ కమిటీ చైర్మన్ పోతంశెట్టి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో పలువురు కమిటీ సభ్యులు వీరులమ్మ ఆలయ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు.

## అనాధ ఆశ్రమం కోసం ధర్మవరం యువత సహాయం



**అంకుశం న్యూస్, ధర్మవరం మార్చి 31:** టీమ్ అమిగోస్ ధర్మవరం యూత్ ఆధ్వర్యంలో సోమవారం ధర్మవరం మండలం గొట్లూరు గ్రామ అనాధ ఆశ్రమం లో వృద్ధులకు చాపలు, వంట సరుకులు టవల్స్ తమ వంతు సహాయం గా అందజేశారు. ఈ కార్యక్రమం లో హేమంత్, రవి తేజ, నవీన్, మోహన్, రవి, భరత్, గురు, హరి, హర్ష, మధు, కుందన్, శీనా, వెంకట పతి రాజు, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారాముల సప్తహం సందర్బంగా స్వామి వార్లను దర్శించుకున్న ఎమ్మెల్యే నల్లమిల్లి



**కాకినాడ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ మార్చి 31:** పెదపూడి మండలం కరకుదురులో శ్రీ సీతారాముల ఆలయంలో శ్రీ సీతారాముల సప్తహం సందర్భంగా స్వామి వార్లను దర్శించుకున్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ,పెదపూడి మండల,కరకుదురు గ్రామ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 2 నుండి 4వ తేదీ వరకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో నూతన ధ్వజస్తంభం సంప్రోక్షణ

**అంకుశం న్యూస్ తిరుపతి మార్చి 31:** అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఏప్రిల్ 2 నుండి 4వ తేదీ వరకు నూతన ధ్వజస్తంభం సంప్రోక్షణ కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఏప్రిల్ 1న సాయంత్రం 6.30 నుండి రాత్రి 8 గంటల వరకు అంకురార్పణ నిర్వహించనున్నారు.

ఇందులో భాగంగా ఏప్రిల్ 2న ఉదయం 8 నుండి 11.15 గంటల వరకు వైదిక కార్యక్రమాలు, వాస్తుహోమం, సాయంత్రం 6 నుండి రాత్రి 8.30 గంటల వరకు కళాపకర్షణ నిర్వహించనున్నారు. ఏప్రిల్ 3న ఉదయం 8.15 నుండి 11 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, సాయంత్రం 4 నుండి 6 గంటల వరకు జీవ ధ్వజస్తంభ మహా శాంతి అభిషేకం, పూర్ణాహూతి జరుగనుంది. ఏప్రిల్ 4న ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు, ఉదయం 9.30 నుండి 10.30 గంటల వరకు మహా పూర్ణాహూతి, కుంభ ప్రోక్షణ శాస్త్రోక్తంగా నిర్వహించనున్నారు.